తెలంగాణ అభివృద్ధి కేసీఆర్‌తోనే సాధ్యం


మనోహరాబాద్‌లో ..


కొల్చారంలో..

జిల్లా వ్యాప్తంగా సోమవారం మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ నాయకులు ఆయా గ్రామాల్లోని ఆలయాల్లో ప్రత్యేక పూజలు చేసి, మొక్కలు నాటారు. ఆస్పత్రుల్లో పండ్లు పంపిణీ చేశారు. అనంతరం నర్సాపూర్ ఎమ్మెల్యే సునీతారెడ్డి మాట్లాడుతూ.. కేసీఆర్ పదేళ్ల పాలనతో తెలంగాణ రాష్ట్రం సుభిక్షంగా మారిందన్నారు. తెలంగాణ అభివృద్ధి కేసీఆర్‌తోనే సాధ్యమవుతుందని తెలిపారు.


శివ్వంపేటలో మొక్క నాటుతున్న ఎమ్మెల్యే సునీతారెడ్డి, ఎమ్మెల్సీ సుభాష్‌రెడ్డి


తూప్రాన్‌లో కేక్ కట్ చేస్తున్న నాయకులు


చిలప్‌చెడ్‌లో..


కౌడిపల్లిలో ..


చిన్నశంకరంపేటలో..


పాపన్నపేట(మెదక్): దుర్గమ్మకు పూజలు


అల్లాదుర్గం: విద్యార్థులకు స్వీట్ల పంపిణీ


వెల్దుర్తిలో..

క్లుప్తంగా

సాగునీరు వృథా


చెక్‌డ్యామ్ నిండి వృథాగా పోతున్న సాగునీరు

చిన్నశంకరంపేట(మెదక్): చిన్నశంకరంపేట–అంబాజీపేట గ్రామాల పెద్ద చెరువు సాగునీరు వృథాగా వాగులో పోతుందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అంబాజీపేట పెద్ద చెరువు నుంచి యాసంగి పంటల సాగుకు తూము ద్వారా నీటిని వదిలారు. అయితే సాగునీటి పంట కాలువలు సక్రమంగా లేకపోవడంతో చెరువునీరు వృథాగా వాగులోకి పోతుందని రైతులు తెలిపారు. దీంతో వాగులలోని చెక్ డ్యామ్‌లు నిండి పొర్లుతున్నాయని చెప్పారు. ఇరిగేషన్ అధికారులు స్పందించి, సాగునీటి కాల్వల నుంచి వృథాగా పోతున్న నీటని అరికట్టేందుకు చర్యలు చేపట్టాలని కోరుతున్నారు.

శివపార్వతుల కల్యాణం


శివాలయంలో పూజలు చేస్తున్న భక్తులు

నిజాంపేట(మెదక్): మండల పరిధిలోని నందిగామ గ్రామంలో శివాలయంలో శివపార్వతుల ఏడవ కల్యాణ మహోత్సవం, ధనలక్ష్మి విగ్రహాన్ని ప్రతిష్ఠించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ.. సకల జనహితం శివమయం అనే సంకల్పంతో ప్రతీ సంవత్సరం శివాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

ఉపాధిహామీ పనులు ప్రారంభించండి


కౌడిపల్లిలో ఉపాధిహామీ సిబ్బందితో మాట్లాడుతున్న ఎంపీడీఓ శ్రీనివాస్

కౌడిపల్లి(నర్సాపూర్): మండలంలోని అన్ని గ్రామాల్లో ఉపాధిహామీ పనులు ప్రారంభించాలని ఎంపీడీఓ శ్రీనివాస్ అన్నారు. సోమవారం ఎంపీడీఓ కార్యాలయంలో ఉపాధి హామీ సిబ్బందితో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మండలంలోని అన్ని గ్రామాల్లో కూలీలకు పనులు కల్పించాలన్నారు. కూలీల సంఖ్య పెంచాలన్నారు. పని అడిగిన ప్రతీ కూలీకి పనులు కల్పించాలన్నారు. కూలీలకు పనులు కల్పించడంలో నిర్లక్ష్యం చేయొద్దని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ కలీముల్లా, ఈసీ ప్రేంకుమార్, టీఏలు పాల్గొన్నారు.

ఆలయం వద్ద షెడ్డు నిర్మాణం


పనులను పరిశీలిస్తున్న మాజీ జెడ్పీటీసీ మహేశ్‌గుప్తా

శివ్వంపేట(నర్సాపూర్): మండల కేంద్రం శివ్వంపేటలోని దుర్గమ్మ ఆలయం వద్ద రూ.1లక్ష సొంత నిధులతో రేకుల షెడ్డును మాజీ జెడ్పీటీసీ మహేశ్‌గుప్తా నిర్మించనున్నారు. దీంతో ఆలయ వద్ద జరుగుతున్న పనులను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. భక్తుల సౌకర్యం కోసం ఆలయ అభివృద్ధికి తనవంతుగా కృషి చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు వెంకటేశ్, లక్ష్మీనర్సయ్య, రామాగౌడ్, కొండల్, పోచాగౌడ్, అశోక్, కమలయ్య తదితరులు పాల్గొన్నారు.

బైక్ పై నుంచి పడి మహిళ మృతి

చిన్నశంకరంపేట(మెదక్): బైక్ పై నుంచి పడి మహిళ మృతి చెందిన ఘటన నార్సింగి మండలం సంకాపూర్ స్టేజీ వద్ద సోమవారం రాత్రి చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళ్తే.. చేగుంట మండలం రెడ్డిపల్లి గ్రామానికి చెందిన రవళి సంకాపూర్ నుంచి భర్త ద్విచక్ర వాహనంపై వస్తుండగా సంకాపూర్ స్టేజీ జారి పడిపోయింది. వెంటనే 108 అంబులెన్స్‌లో రామాయంపేట ప్రభుత్వాస్పత్రికి తరలించారు. అప్పటికే మహిళ మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు. ఈ మేరకు పోలీస్‌లు కేసు నమోదు చేశారు.

బీజేపీతోనే సంక్షేమం

పెద్దశంకరంపేట(మెదక్): బీజేపీతోనే సంక్షేమం, అభివృద్ధి సాధ్యమని పార్టీ మండలాధ్యక్షుడు కోణం విఠల్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థిగా బీజేపీ తరుపున పోటీ చేస్తున్న అంజిరెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలన్నారు. సోమవారం పెద్దశంకరంపేట మండలంలో పట్టభద్రుల ఓటర్లను కలిసి కరపత్రం అందజేసి, బీజేపీ అభ్యర్థిని గెలిపించాలని అభ్యర్థించారు. నిరుద్యోగుల సమస్యలను పరిష్కరించడంలో బీజేపీ ముందుంటుందన్నారు. కార్యక్రమంలో నాయకులు కృష్ణ తదితరులున్నారు.

రుస్తుంపేటలో..

నర్సాపూర్ రూరల్: బీజేపీ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి అంజిరెడ్డికి మద్దతుగా సోమవారం మండలంలోని రుస్తుంపేటలో రాష్ట్ర బీజేపీ ఓబీసీ అధ్యక్షుడు రమేశ్‌గౌడ్ ఆధ్వర్యంలో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బీజేపీ నాయకులు, కార్యకర్తలు అంజిరెడ్డి గెలుపు కోసం సైనికుల్లా ఊరూరా ప్రచారం నిర్వహించి, అంజిరెడ్డి గెలుపుకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండలాధ్యక్షుడు నగేష్, రామ్‌రెడ్డి, శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.


పెద్దశంకరంపేట(మెదక్): ప్రచారం చేస్తున్న బీజేపీ నాయకులు


రుస్తుంపేటలో ప్రచారం చేస్తున్న బీజేపీ శ్రేణులు

డిజిటల్ క్రాప్ విధానంతో మేలు

వ్యవసాయ సహాయ సంచాలకులు రాజ్‌నారాయణ

రామాయంపేట(మెదక్): డిజిటల్ క్రాప్ సర్వే విధానంతో రైతులకు మేలు కలుగుతుందని వ్యవసాయ సంచాలకులు రాజ్‌నారాయణ అన్నారు. మండలంలోని ప్రగతి ధర్మారం గ్రామంలో కొనసాగుతున్న డిజిటల్ క్రాప్ సర్వే కార్యక్రమాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రత్యేకంగా రూపొందించిన యాప్ నందు రైతుల పంట విస్తీర్ణం, సర్వే నంబర్ల వారీగా నమోదు చేస్తామన్నారు. ఏ పంటలు ఎంతమేర సాగవుతున్నాయనే సమాచారం యాప్ ద్వారా కచ్చితంగా తెలుస్తుందన్నారు. ఈ సమాచారంతో వచ్చే సీజన్‌లో రైతులకు అవసరమైన ఎరువులు, విత్తనాల మోతాదును అంచనా వేయడానికి ఉపయోగపడుతుందని, ప్రస్తుతం ధర్మారంతో పాటు అక్కన్నపేట, కాట్రియాల, రామాయంపేట మండలాల్లో సర్వే కోసం ఎంపిక చేశామని తెలిపారు. ఇతర గ్రామాల్లో ఆఫ్‌లైన్ ద్వారా పంటల నమోదు చేస్తామని చెప్పారు. రైతులు సహకరించి తమ సిబ్బందికి పూర్తి స్థాయిలో సమాచారం అందజేయాలని సూచించారు. కార్యక్రమంలో వ్యవసాయ విస్తీర్ణ అధికారులు, రైతులు పాల్గొన్నారు.


ప్రగతి ధర్మారంలో డిజిటల్ క్రాప్ సర్వే విధానాన్ని పరిశీలిస్తున్న రాజ్‌నారాయణ

దొంగలను పట్టుకున్న గ్రామస్తులు

నర్సాపూర్ రూరల్: చోరీకి ప్రయత్నించిన ఇద్దరు వ్యక్తులను పట్టుకొని పోలీసులకు అప్పగించిన సంఘటన మండలంలోని గొల్లపల్లిలో ఆదివారం రాత్రి జరిగింది. గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామాన్ని ఆనుకొని ఉన్న కేతకి భ్రమరాంబ మల్లికార్జునస్వామి ఆలయంలో ఆదివారం రాత్రి గుర్తు తెలియని ఇద్దరు వ్యక్తులు ఆలయ తలుపులను ధ్వంసం చేసి, చోరీకి ప్రయత్నిస్తుండగా గ్రామస్తులు గమనించి వారిని పట్టుకున్నారు. అదే రాత్రి ఇద్దరు వ్యక్తులను పోలీసులకు అప్పగించినట్లు గ్రామస్తులు తెలిపారు. ఈ విషయమై నర్సాపూర్ ఎస్‌ఐ లింగంను వివరణ కోరగా.. చోరీకి ప్రయత్నించిన ఇద్దరిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు చెప్పారు.


గొల్లపల్లిలో ఇద్దరు వ్యక్తులను పట్టుకున్న గ్రామస్తులు

బొడ్మట్‌పల్లిలో రెచ్చిపోయిన దొంగలు

బంగారంతోపాటు బైక్ అపహరణ

టేక్మాల్(మెదక్): రెండిళ్లలో దొంగలు చోరీకి పాల్పడిన ఘటన టేక్మాల్ మండలం బొడ్మట్‌పల్లిలో ఆదివారం రాత్రి చోటు చేసుకుంది. స్థానికుల కథనం మేరకు.. గ్రామానికి చెందిన గడ్డం కవిత కుటుంబ సభ్యులు ఇంటికి తాళం వేసి పక్కనే ఉన్న మరో ఇంట్లో నిద్రించారు. తాళం వేసిన ఇంటిలోకి గుర్తు తెలియని దుండగులు చొరబడి వస్తువులన్నీ చిందరవందర పడేసి రెండు తులాల బంగారు కమ్మలు, గుండ్లు, 20 తులాల పట్టగొలుసులతో పాటు కొంత నగదును ఎత్తుకెళ్లారు. అదే గ్రామానికి చెందిన భవానీ గణేశ్ ఇంట్లోకి చొరబడి వస్తువులన్నీ చిందరవందరగా పడేశారు. మరో కాలనీలో గడ్డం రమేశ్ ఇంటి బయట పార్కు చేసిన బైక్‌ను అపహరించుకుపోయారు. సోమవారం విషయం తెలుసుకున్న ఎస్‌ఐ రాజేశ్ సిబ్బందితోపాటు మెదక్ క్లూస్‌టీమ్‌తో ఘటనా స్థలానికి చేరుకొని వివరాలను సేకరించారు. బాధితులు ఫిర్యాదు చేసినట్లు పేర్కొన్నారు. బొడ్మట్‌పల్లి 161హైవే పక్కన మరో బైక్‌ను అనుమానాస్పదంగా గుర్తు తెలియని వ్యక్తులు వదిలేసి వెళ్లడంతో పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.


వివరాలను సేకరిస్తున్న ఎస్‌ఐ రాజేశ్

భూంపల్లి యువత భరోసా

మిరుదొడ్డి(దుబ్బాక): ఇటీవల మృతి చెందిన స్థానిక అతికం బాలమణి కుటుంబ సభ్యులకు భూంపల్లి యువకులు ఆర్థిక సాయంచేసి భరోసా ఇచ్చారు. ఆమె కొడుకు ప్రమాదంలో గాయపడి చికిత్స పొందుతున్నాడు. అలాగే భర్త సంబంధిత వ్యాధితో బాధ పడుతున్నాడు. ఈ క్రమంలో సుమారు 50 మంది యువకులు సోమవారం మృతురాలి భర్త ఏదుల్ గౌడ్‌ను పరామర్శించారు. రూ.30వేల ఆర్థిక సాయంతో పాటు, 50కిలోల బియ్యం అందించారు. ప్రభాకర్, కృష్ణ హరి, రాజు, పరశురాములు, కిషన్, గణేశ్, రామస్వామి, గోవర్ధన్, స్వామి తదితరులు పాల్గొన్నారు.

రైతుబంధుపై ఆంక్షలు వద్దు

కొల్చారం(నర్సాపూర్): అర్హులకు రైతుబంధును అందించే విషయంలో ప్రభుత్వం ఆంక్షలు విధించొద్దని నర్సాపూర్ ఎమ్మెల్యే సునీతారెడ్డి ప్రభుత్వాన్ని కోరారు. మండలంలోని వరిగుంతం ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం పరిధిలోని సర్వేనంబర్ 121లో రెండు ఎకరాలలోపు రైతులకు రైతుబంధు ఖాతాల్లో జమ కాలేదు. సోమవారం గ్రామాన్ని సందర్శించిన ఎమ్మెల్యే దృష్టికి అక్కడ రైతులు ఈ విషయాన్ని తీసుకెళ్లారు. దీనిపై స్పందించిన ఎమ్మెల్యే ఫోన్‌లో కలెక్టర్‌తో మాట్లాడుతూ.. తమ ప్రభుత్వ హయంలో, కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన మొదట్లో రైతులకు రైతుబంధు విడుదల చేసిన ప్రభుత్వం, ఇప్పుడు నిలిపివేయడంపై ఆరా తీశారు. ఈ విషయంలో స్పందించి రైతులకు న్యాయం చేయాలని కోరారు. అక్కడి నుంచి ఆమె పైతర గ్రామానికి చేరుకొని గ్రామ మాజీ సర్పంచ్ మురళీగౌడ్ కుటుంబాన్ని పరామర్శించారు. ఎమ్మెల్యే వెంట డీసీఎంఎస్ వైస్ చైర్మన్ రమేశ్‌కుమార్, తాజా మాజీ ఎంపీపీ, జెడ్పీటీసీ మంజుల, మేఘమాల, మండలాధ్యక్షుడు గౌరీశంకర్ గుప్తా, యువజన నాయకుడు రవితేజ రెడ్డి, సంతోష్ కుమార్ తదితరులు ఉన్నారు.

వాల్ పోస్టర్ల ఆవిష్కరణ


వాల్ పోస్టర్లను ఆవిష్కరిస్తున్న టీవీఏసీ జాక్ నాయకులు

మనోహరాబాద్(తూప్రాన్): విద్యుత్ సంస్థలో పనిచేస్తున్న ఆర్టిజన్ కార్మికులను రెగ్యులర్ పోస్టులకు కన్వర్షన్ చేయాలని టీవీఏసీ జాక్ మెదక్ జిల్లా చైర్మన్ బీఎన్ స్వామి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం మండలంలోని కాళ్లకల్ గ్రామంలో విద్యుత్ సబ్‌స్టేషన్ వద్ద చలో విద్యుత్ సౌధ వాల్ పోస్టర్లను ఆర్టిజన్ కార్మికులతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. కాంగ్రెస్ ఎన్నికల్లో తమకు సమస్యను పరిష్కరిస్తామని ఇచ్చిన హామీని ఇంతవరకు నెరవేర్చలేదని ఆవేదన వ్యక్తం చేశారు. అందుకే ప్రభుత్వం దృష్టికి వెళ్లేలా ఈ నెల 20న 20 వేల మంది కార్మికులతో విద్యుత్ సౌధ వద్ద సీఎండీ సామూహిక వినతిపత్రం అందజేస్తామన్నారు. కార్యక్రమంలో రాము, మన్సూర్, జుబేర్, ఐలయ్య, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

ఉన్నత చదువుతోనే భవిష్యత్

ప్రిన్సిపాల్ బాలమణి

టేక్మాల్(మెదక్): ఉన్నత చదువులతోనే విద్యార్థులకు మంచి భవిష్యత్ ఉంటుందని కేజీబీవీ ప్రిన్సిపాల్ బాలమణి తెలిపారు. టేక్మాల్ కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో సోమవారం పదో తరగతి విద్యార్థులకు వీడ్కోలు సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. బాలికలు చదువుతోనే అన్ని రంగాల్లో రాణించవచ్చునన్నారు. చదువే మనోధైర్యాన్ని పెంపొందిస్తుందని తెలిపారు. క్రమశిక్షణతో కష్టపడి చదువుతూ పరీక్షల్లో మంచి మార్కులతో ఉత్తీర్ణత సాధించి, అందరికి ఆదర్శంగా నిలవాలని సూచించారు. కార్యక్రమంలో భాగంగా సాంస్కృతిక కార్యక్రమంలో విద్యార్థులు నృత్యాలు చేశారు. కార్యక్రమంలో టీచర్లు శ్యామల, సువర్ణ, మౌనిక, రేఖ, నవనీత, సంధ్య, రేణుక, సుజాత, సంతోషి, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.


టేక్మాల్ కేజీబీవీలో ఉపాధ్యాయులతో విద్యార్థులు

వైభవంగా లక్ష్మీనర్సింహస్వామి ఉత్సవాలు

చేగుంట(తూప్రాన్): మండలంలోని కసాన్‌పల్లి గ్రామంలో సోమవారం యాదవ సంఘం నాయకులు నిర్వహించిన మల్లన్నగుట్ట జాతరలో ఎమ్మెల్యే ప్రభాకర్‌రెడ్డి హాజరయ్యారు. అనంతరం బీకొండాపూర్ లక్ష్మీనర్సింహస్వామి ఉత్సవాల్లో ఎమ్మెల్యేతో పాటు ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ వెంకటయ్య బండ్ల ఊరేగింపును ప్రారంభించారు. మండలంలోని ఆలయాల అభివృద్ధి కోసం ప్రత్యేక చొరవను చూపించి ఉత్సవాలను మరింత ఘనంగా జరుపుకునేలా చేస్తానని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో యాదవ సంఘం నాయకులు శ్రీకాంత్, మల్లేశం, స్వామి, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు నారాయణరెడ్డి, జిల్లా నాయకులు రాజిరెడ్డి, మాజీ సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు శ్రీనివాస్, పలు గ్రామాల బీఆర్ఎస్ నాయకులు భక్తులు పాల్గొన్నారు.


బీకొండాపూర్‌లో బండ్ల ఊరేగింపును ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే ప్రభాకర్‌రెడ్డి

సహకార బ్యాంకుల్లో అన్ని రకాల రుణాలు

పాపన్నపేట(మెదక్): సహకార బ్యాంకుల్లో అన్ని రకాల రుణాలు లభిస్తాయని పాపన్నపేట మేనేజర్ కిషన్ అన్నారు. సోమవారం చీకోడ్ గ్రామంలో జరిగిన రైతు అవగాహన సదస్సులో ఆయన మాట్లాడుతూ.. తమ బ్యాంకుల్లో పౌల్ట్రీ, డైరీ, షీప్, రైతు నేస్తం, హౌసింగ్, విద్య సంబంధిత రుణాలు ఇస్తామన్నారు. డీసీసీబీ బ్యాంకులో ఫిక్స్‌డ్ డిపాజిట్ చేస్తే, ఇతర బ్యాంకుల కన్న ఎక్కువ వడ్డీ వస్తుందన్నారు. బంగారు ఆభరణాలపై తక్కువ వడ్డీకే రుణాలు ఇస్తామని చెప్పారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ సుధీర్ చంద్రదేశ్‌పాండే, మాజీ సర్పంచ్ తిరుపతిరెడ్డి, కొండల్‌రెడ్డితో పాటు రైతులు పాల్గొన్నారు.


రైతులతో మాట్లాడుతున్న బ్యాంక్ మేనేజర్ కిషన్

పంచాయతీ కార్యదర్శిని సస్పెండ్ చేయాలి

ములుగు(గజ్వేల్): మాదిగ మహిళలను కించపరిచిన మండలంలోని వాగునూతి గ్రామ కార్యదర్శి మంజులను తక్షణమే సస్పెండ్ చేయాలని డిమాండ్ చేస్తూ ఎంఎస్పీ జిల్లా అధ్యక్షుడు పెర్క పరశురాములు, ఎమ్మార్పీఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు బుడిగె మహేశ్ తదితరులు అదనపు కలెక్టర్ గరీమ అగర్వాల్‌కు సోమవారం వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో గజ్వేల్ నియోజకవర్గ ఇన్‌చార్జి ఆంజనేయులు, ములుగు, జగదేవ్‌పూర్, వర్గల్ మండలాల అధ్యక్షులు మహేశ్, రాజు, నవీన్, వెంకటేశ్ పాల్గొన్నారు.


వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

నూతన ఉపాధ్యాయుల బాధ్యతల స్వీకరణ

చిలప్‌చెడ్(నర్సాపూర్): మండలంలోని పలు పాఠశాలల్లోకి సోమవారం ఏడుగురు నూతన ఉపాధ్యాయులుగా బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా మండల విద్యాధికారి విఠల్ మాట్లాడుతూ.. చిట్కుల్ (బద్రియా తండా) ప్రాథమిక పాఠశాలలో సంతోష్, రాజేశ్వరి, గౌతాపూర్ పాఠశాలకు రామ్‌రాజ్, అజ్జమర్రి పాఠశాలలో నర్సయ్య, చండూర్ పాఠశాలకు బాల్‌రాజ్, సోమక్కపేట్ పాఠశాలకు పండరి, చిలప్‌చెడ్ పాఠశాలలో అంజయ్య బాధ్యతలు స్వీకరించారన్నారు.

పెద్దశంకరంపేటకు ముగ్గురు..

పెద్దశంకరంపేట(మెదక్): మండలంలో ఆయా గ్రామాల ఉపాధ్యాయులుగా అపాయింట్‌మెంట్ ఆర్డర్‌ను ఎంఈఓ వెంకటేశం అందజేశారు. విద్యార్థుల అభివృద్ధికి నూతన ఉపాధ్యాయులు కృషి చేయాలని ఎంఈఓ సూచించారు. కార్యక్రమంలో సిబ్బంది సంపత్‌రెడ్డి, సంగమేశ్వర్ ఉన్నారు.

అల్లాదుర్గం(మెదక్): మండలంలో సోమవారం 2008 డీఎస్సీ అభ్యర్థులు 11 మంది ఎంఆర్‌సీ కార్యాలయంలో జాయినింగ్ అయినట్లు మండల విద్యాధికారి ధనుంజయ్య చెప్పారు. మండలానికి 13 మంది అభ్యర్థులను ప్రభుత్వం కేటాయించగా, ఇందులో 11 మందిని జాయినింగ్ చేసుకున్నట్లు ఆయన తెలిపారు. ఉపాధ్యాయులను మండలంలోని వివిధ పాఠశాలలకు పంపించినట్లు చెప్పారు.

ఉపాధ్యాయుల నియామకం

రేగోడ్(మెదక్): మండలంలోని పలు ప్రభుత్వ పాఠశాలల్లోని విద్యార్థులకు కొంత ఊరటనిచ్చింది. ప్రభుత్వం ఎట్టకేలకు పది మంది ఉపాధ్యాయులను నియమించింది. ఎంఈఓ గురునాథ్ సోమవారం మాట్లాడుతూ.. మండలంలోని 29 పాఠశాలల్లో 131 ఉపాధ్యాయుల పోస్టులకు 38 పోస్టులు ఖాళీ ఉండగా.. 2008 డీఎస్సీలో పదిమంది ఉపాధ్యాయులను మండలానికి ఎంపిక చేశారని తెలిపారు. పదిమందిలో నలుగురు ఉపాధ్యాయులుగా బాధ్యతలు తీసుకున్నారని చెప్పారు.

కౌడిపల్లికి ముగ్గురు..

కౌడిపల్లి(నర్సాపూర్): మండలానికి కొత్తగా ముగ్గురు ఉపాధ్యాయులు నియామకమయ్యారు. సోమవారం మండలానికి ముగ్గురు ఎస్‌జీటీ ఉపాధ్యాయులు వచ్చారు.


చిలప్‌చెడ్(నర్సాపూర్): నూతన ఉపాధ్యాయులకు జాయినింగ్ పత్రాలు అందిస్తున్న ఎంఈఓ విఠల్


కౌడిపల్లి ఎంఈఓ కార్యాలయంలో నియామక పత్రాలు అందిస్తున్న నూతన ఉపాధ్యాయులు


కొత్వాన్‌పల్లి పాఠశాలలో విధుల్లో చేరుతున్న నూతన ఉపాధ్యాయుడు మోహన్